01ATP12_01ATP12.qxd 12-05-2023 PM 11:23 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 13 మే 2023 పేజీలు : 04




పెరుమాళ్ల జీవానందరెడ్డి

# రాష్ట్రంలో హిందువుల వ్యతిరేక పాలన వైసీపీ పతనానికి తొలిమెట్టు

- మోయలేని పాపాలు చేసి యాగాలు చేస్తే ఏం ప్రయోజనం - టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో**

రాష్ట్రంలో హిందూ వ్యతిరేక పాలన హద్దు మీరిందని ఎక్కడ చూసినా దేవాలయాల ధ్వంసాలు, దేవాలయ భూములపై కబ్జాలు ఇది తప్ప నాలుగు సంవత్సరాలలో వైసీపీ చేసింది ఏమీ లేదని టిడిపి నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గం సీనియర్ తెలుగుదేశం నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నో శక్తివంతమైన దైవ క్షేత్రాల పీఠాధిపతులు ధర్మాన్ని రక్షించుకొస్తున్న దైవ స్వరూపులకు కూడా ఇంతటి క్రోదం విరక్తి చెంది బయటకు వచ్చి వారి అరాచకాలను తెలియజేస్తున్నారంటే వైసీపీ నాయకుల దోపిడి ఎంత వరకు ఉందో ప్రజలు పసిగడుతున్నారన్నారు. చేసిన పాపాలు మూటకట్టుకుని కోట్లు ఖర్చు పెట్టి యాగాలు చేస్తే మీ పాపాలు తొలగుతాయనుకోవడం పొరపాటే అన్నారు. మీ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ఎన్ని యాగాలు చేసినా తిరిగి సీఎం కుర్చీ కాదు కదా కార్యాలయం మెట్లు కూడా ఎక్కలేరని జీవానందరెడ్డి హెచ్చరించారు. ప్రపంచ దేశాలే హిందూ ధర్మాన్ని గౌరవిస్తూ ఆచరిస్తుంటే మీరు ముఖ్యమంత్రి పదవి స్వీకరించి నాలుగేళ్లలో హిందువుల వ్యతిరేక పాలన తప్ప చేసింది ఏమీ లేదన్నారు. ఉదాహరణకి శ్రీరామనవమికి రాములోరి పట్టు వస్త్రాలు అందించాల్సిన ముఖ్యమంత్రి కాలు బెనకడం తెల్లవారగానే వైసీపీ బహిరంగ సభకు హాజరు కావడం అంటే హిందుత్వానికి మీరు ఇస్తున్న విలువ అక్కడే ప్రజలు కనులారా చూస్తున్నారన్నారు. మీరు ఎన్ని ఊహలు పండిన ధర్మదేవత నీడ కూడా తాకలేరని ధర్మ రక్షతి రక్షిత: అన్న విధంగా మన హిందుత్వాన్ని ధర్మదేవతే కాపాడుకుంటుందని అన్నారు. సాక్షాత్తు శ్రీరాములు వారే మీ చేతి నుంచి పట్టు వస్త్రాలు స్వీకరించడానికి ఇష్టపడడం లేదంటే మీ వైసీపీ పతనం ఎక్కడికి చేరుతుందో గమనించాలన్నారు. ఇతరులను భస్మం చేయడానికి యాగాలు చేసి తెచ్చుకున్న వరంతో బస్మాసురుడే భస్మమైనట్టు వైసీపీ ప్రభుత్వాన్ని కూడా అదే గతి పడుతుందన్నారు పెరుమాళ్ల జీవానందరెడ్డి హెచ్చరించారు.

# దిద్దుబాటు చర్యలకు దిగిన వైసీపీ

- రంగంలోకి ట్రబుల్ షూటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి - నియోజకవర్గాల వారీగా సమీక్షలు
- పోలీసు బందోబస్తు మధ్య సమావేశాలు - సెల్‌ఫోన్లు కూడా అనుమతి నిల్



జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఎమ్మెల్సీ శివరామిరెడ్డి భేటి



ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఉరవకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆయన తనయుడు ప్రణయ్‌రెడ్డి భేటి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే శాసనసభ, లోక్ సభ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా నియోజకవర్గాల వారీగా వైసీపీ నేతల్లో అసంతృప్తులను, వర్గ విబేదాలను పోగొట్టేందుకు ఇంకా ఐక్యంగా వైసీపీ క్యాడర్ పని చేసే విధంగాచర్యలు తీసుకునేందుకు ఆ పార్టీ అధిష్ఠాన వర్గం దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టింది. అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి హోదాలో ట్రబుల్ షూటర్‌గా పేరుపొందిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వైసీపీ అధిష్ఠాన వర్గం రంగంలోకి దింపింది. సరికొత్త రీతిలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించేందుకు వైసీపీ అధిష్ఠాన వర్గం శ్రీకారం చుట్టడం విశేషం. శుక్రవారం అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, రాయదుర్గం, ఉరవకొండ శాసనసభ స్థానాల్లోని నాయకులతో నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించారు. అనంతపురం శివారులోని నాగిరెడ్డిపల్లి వద్ద నూతనంగా నిర్మించిన ఒక ఫాం హౌస్‌లో కట్టు దిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య సమీక్షలు నిర్వహించారు. అసమ్మతి వాదులు గ్రూపుల వారీగా వచ్చి జిందాబాదులు, వ్యతిరేక నినాదాలు చేయకుండా పరిమిత సంఖ్యలోనే ముఖ్య మైన నాయకులను సమావేశానికి ఆహ్వానించినట్లు తెలిసింది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారిని కూడా ఆ దరిదాపుల్లోకి రాకుండా నిర్వాహకులు నిషేదం విధించారు. సమీక్షలకు హాజరయ్యే నాయకులు, వారి అనుచరులు సెల్‌ఫోన్లు సమావేశ మందిరంలోకి తీసుకురానివ్వకుండా నిర్వాహకులు కట్టడి చేశారు. ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితోపాటు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జిల్లా పార్టీ పరిశీలకులు శ్రీనివాస్ మాత్రమే అన్ని సమీక్ష సమావేశాల్లో పాల్గొన్నారు. ఉరవకొండ శాసనసభ నియోజకవర్గం వైసీపీ సమీక్షలో ఒకరినొకరు ఫిర్యాదులు చేసుకున్నట్లు టికెట్లు తమమే కావాలని, ఫలానా వారికి టికెట్లు కూడా ఇవ్వకూడదని ఫిర్యాదులు చేసుకున్నట్లు తెలియ వచ్చింది. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్‌చార్జ్ వై.విశ్వేశ్వర్‌రెడ్డి ఆయన తనయుడు వై.ప్రణయ్‌రెడ్డి తదితరులతో ప్రత్యేకంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశమయ్యారు. అదే విధంగా ఎమ్మెల్సీ శివరామిరెడ్డితో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైసీపీ నేత మధుసూధన్‌రెడ్డి ఆయన తమ్ముడి తనయుడు నిఖిల్‌రెడ్డిలు ప్రత్యేకంగా ఇన్‌చార్జ్ మంత్రితో సమావేశమయ్యారు. ఉరవకొండ నియోజకవర్గానికి సంబంధించి గ్రూపుల వారీగాపెద్దఎత్తున జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిని కలవాలని ప్రయత్నంచేసినప్పటికీ నిర్వాహకులు మాత్రం ఒక్కొక్కగ్రూపు నుంచి 20 మందికి మంచి సమీక్ష సమావేశానికి అనుమతి ఇవ్వలేదని తెలియవచ్చింది. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను తెలియజేయడంతోపాటు నియోజకవర్గంలోకొందరు పార్టీకి వ్యతిరేకంగా మిగతా 2లో...




## జగనన్నకు చెబుదాం పిటిషన్లపై బాధ్యతగా పని చేయండి

- రీఓపెన్ అస్సలు ఉండరాదు - జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు

**శ్రీసత్యసాయిజిల్లా, మే 12, ప్రభాతవార్త ప్రతినిధి:**



జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

అత్యంత ముఖ్యమైన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాల పట్ల అధికారులు బాధ్యతగా పని చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. శుక్రవారం పుట్టపర్తిలోని జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు స్పందన, రీ ఓపెన్‌పిటిషన్లు, గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్నకు చెబుదాంకార్యక్రమం క్రింద వచ్చిన పిటిషన్లు తదితర అంశాలపై సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పే నాయక్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, ఎపిఎస్‌పి డిసిఎల్ ఎస్‌ఇ మోసెస్, పంచాయతీరాజ్ ఎస్‌ఇ గోపాల్ రెడ్డి, వ్యవసాయాధికారి సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మున్సిపల్ కమీషనర్లతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రీఓపెన్ పిటిసన్లు 28 ఉన్నాయని, ఇలా కాకుండా నాణ్యతగా పిటిషన్లను పరిష్కరించాలని, ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జిదారుతో నేరుగా వ్యక్తిగతం మాట్లాడి ఒక సారి రీఓపెన్‌కు పరిష్కారం చూపాక మరో మారు రీఓపెన్‌లోకి రాకుండా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్లకు సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ-7, పశుసంవర్ధకశాఖ-4, ఎస్‌పిడిసిఎల్-4, హౌసింగ్ -15, సివిల్ సప్లై-1, వాలంటీర్-2, హర్టికల్చర్-1మున్సిపల్ అడ్మినిస్టేషన్-3, పంచాయతీరాజ్ -10, పోలీస్ -2, రెవెన్యూ -10, ఆర్‌డబ్ల్యూఎస్ -10, సర్వే-2 పిటిషన్లు వచ్చాయన్నారు. ప్రతి రోజూ తహశీల్దార్లు, ఎంపిడిఓలు కార్యాలయానికి రాగానే జగనన్నకు చెబుదాం, రీ ఓపెన్ కేసులు ఎన్ని ఉన్నాయో చూసుకొని పరిష్కరించాలన్నారు. గడపగడనకు మరన ప్రభుత్వంకు సంబంధించి పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 18 పనులు గ్రౌండ్ చేయాల్సి ఉందని, త్వరితగతిన మొదలు పెట్టాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 63 పనులకు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ పరిధిలో గుర్తించిన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని, రెవెన్యూ మ్యూటేషన్లకు సంబంధించి మ్యూటెసన్ ఫర్ కరెక్షన్‌లో ఫారే మ్రట్ నోటీస్‌జాతీర 3 చోట్ల బియాండ్ ఎస్‌ఎల్‌ఎలో ఉందని, వెంటనే తహశీల్దార్‌లు చొరవ తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న భూ హక్కు పత్రాలను వెంటనే పంపిణీ చేయాలన్నారు. రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో వచ్చే ఆదివారం లోపు స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, సర్వే ఎడిని ఆదేశించారు. మనబడి నాడు-నేడు సంబంధించి మండల స్థాయిలో జరుగుతున్న పనులకు ఎంపిడిఓలు బాధ్యులని, పనులు జరుగుతున్న చోట ప్రతి రోజూ ఒక పాఠశాలను తనిఖీ చేయాలన్నారు. మేజర్ అండ్ మైనర్ మరమ్మత్తులు, మరుగుదొడ్లు, వంటగదిని పూర్తి చేయాలని, జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్లను పరిశీలించాలని, స్టాక్ ఎంతవచ్చింది. తనిఖీ చేయాలన్నారు. పాఠవాల పునః ప్రారంభంరోజు నుండే జగనన్న విద్యాకానుక కిట్లను అందజేయడంజరుగుతుందని, ఇందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## పొత్తులు అధికారం కోసమా.. ప్రజల కోసమా పవన్‌కళ్యాణ్

- ఎన్ని పార్టీలు ఏకమైనా మరోమారు వైసీపీదే విజయం
- అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



చదువు చెప్పిస్తానని చిన్నారికి భరోసా ఇస్తున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, మే 12 ప్రభాతవార్త**

రాష్ట్రంలో రానున్న ఎన్నికల కోసం పొత్తులు పెట్టుకుంటామని చెబుతున్న పవన్ కళ్యాణ్ పొత్తులు ప్రజల కోసమా.. మీ అధికారం కోసమా అన్నది స్పష్టత ఇవ్వాలని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 6వ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సుజాతతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు అందుతున్న మేలును వివరిస్తూ ఇదే సందర్బంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనతో రాష్ట్రంలో ప్రజలంతా వైసీపీ వెంటే ఉండటంతో తమకు రాజకీయ భవిష్యత్తు లేదన్న భయంతో ప్రతిపక్షాలన్నీ ఏకమవుతున్నాయన్నారు. అంతేకాకుండా రాష్ట్రంలో వైసీపీ విముక్త రాష్ట్రంగా మారుస్తామని పవన్‌కళ్యాణ్ ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు మేలు చేస్తున్న ప్రభుత్వం ఎందుకు దిగిపోవాలని ఆయన ప్రశ్నించారు. అంతేకాకుండా గతంలో టిడిపి-జనసేన కలిసి అధికారాన్ని పంచుకున్నాయని, నాడు ప్రజా అభివృద్ధిని ఎందుకు చేయలేక పోయాయని ఆయన ప్రశ్నించారు. అనంతపురం నగరంలో సైతం గతంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేసిన టీడీపీనేతలు నేడు పనులు పూర్తి కాగానే తాము ఈ పనులు చేయాలని అనుకున్నామంటూ సెల్ఫీలకు ఫోజులు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. అందంగా తయారైన రోడ్లను తమ అందాన్ని చూసుకుంటు సెల్ఫీలు తీసుకుని స్థానిక ప్రజలు నమ్మరన్న ఉద్దేశ్యంతో బయటి ప్రాంతం వారి ద్వారా ఇవి తాము చేయాలని అనుకున్నట్లు ప్రచారంచేసుకుంటున్నా రన్నారు. ఐదేళ్ల టీడీపీ పాలనలో ఒక నాయకుడు రోడ్డు పనులు చేపట్టే ప్రయత్నం చేస్తే మరోనాయకుడు వాటిని అడ్డుకునే ప్రయత్నంచేశారని, వారి పాలన అంతా కలహాలతో సరిపోయింది తప్పా ఏ ఒక్క అభివృద్ధి చేయలేక పోయారన్నారు. నేడు తమ ప్రభుత్వంలోని ప్రజా ప్రతినిధులంతా కలిసి కట్టుగా నగర అభివృద్ధి చేపడుతున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డిఇజన్‌లోని ఓ చిన్నారి తల్లి చనిపోయిందని, తండ్రిపట్టించుకోవడం లేదని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆ అమ్మాయిని రెసిడెన్షియల్ పాఠశాలలో చేర్పించి చదివిస్తానని భరోసా కల్పించారు. కార్యక్రమంలోనగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీమేయర్ వాసంతి సాహిత్య, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, బిసి విభాగంరీజనల్ కోఆర్డినేటర్ రమేష్‌గౌడ్, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు గౌస్‌బేగ్, భూమిరెడ్డి జాహ్నవి, అనుబంధ సంఘాల అధ్యక్షులు సైఫుల్లా బేగ్, శ్రీదేవి, కొర్రపాడు హుస్సేన్‌పీరా, జేసీఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, రాజేశ్వరి, జయలలిత, సంపంగి రామాంజినేయులు, శ్రీనివాసులు, వైసీపీ నేతలు యోగి, పెన్నోబిళేసు, మహిళా నేతలు గౌరి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## డెంగీ యాక్షన్ ప్లాన్ అమలు చేయండి

- జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, మే 12 ప్రభాతవార్త**

జిల్లాలో డెంగీ వ్యాధిని కట్టడి చేసేందుకు యాక్షన్ ప్లాన్ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమీషనర్లు, పంచాయతీశాఖ, వైద్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి జిల్లా స్థాయి కీటక జనిత వ్యాధుల నివారణ సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ డెంగీ దోమలు వృద్ధి చెందే ప్రాంతాలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో నీరు నిలిచినప్పుడు మలేరియా దోమలు వృద్ధి చెందితే కప్పి వుంచిన నీళ్లలో డెంగీ దోమ ఎక్కువగా వృద్ధి చెందుతుందన్నారు. కొబ్బరి బొండాలు, పాతటైర్లలో నిలిచిన నీళ్లు, మూసి వున్న డ్రైనేజి కాల్వల్లో డెంగీ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. ఎప్పటిప్పుడు మురుగు కాలువలు పరిశుభ్ర పరుస్తూ పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. డెంగీ కేసులు కనిపించిన గ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ విధానంలో భాగంగా గ్రామాల్లో పర్యటించే డాక్టర్లు, వైద్యసిబ్బంది డెంగీ వ్యాధి ప్రబలే విధానం గురించి అవగాహన కల్పించాలన్నారు. మహిళలకు డెంగీ గురించి అవగాహన కల్పించే బాధ్యత డిఆర్‌డిఎ, మహిళా శిశు సంక్షేమశాఖలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంలో మహిళా శిశు సంక్షేమశాఖ, గనులు, పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ భాగస్వామ్యం కావాలన్నారు. వాలంటీర్ ఆర్గనైజేషన్స్, ఇతర ఎన్‌జిఒల సహకారం తీసుకోవాలన్నారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో డెంగీ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విద్యాశాఖ, సంక్షేమశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ కీటక జనిత వ్యాధుల ప్రొఫైల్ గురించి తెలిపారు. దోమల వల్ల మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, బోధవ్యాధి, మెదడువాపువ్యాధులు వస్తాయన్నారు. దోమలు వృద్ధి ప్రదేశాల గురించి తెలియచేస్తూ దోమల పెరుగుదలను అరికట్టడానికి అనుబంధ శాఖల సహకారం కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ ఆర్‌డి పివిఎస్‌ఎన్ మూర్తి, డిఎంహెచ్‌ఎం వీరబ్బాయి, డిపిఒ ప్రభాకరరావు, నగర మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజరావు, ఇతర మున్సిపాలిటీల కమీషనన్లు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

**మున్సిపాలిటీలో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం చేయండి :**

డెంగీ యాక్షన్ ప్లాన్ అమలుతో పాటు మున్సిపాలిటీల్లో చేపడుతున్న ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. జగనన్న స్వచ్ఛ సంకల్పం, క్లీన్ ఆంధ్రప్రదేశ్, ఇళ్ల నిర్మాణాలు, భూ రికార్డుల స్వచ్ఛీకరణ, శాశ్వత భూ హక్కు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. మున్సిపాలిటీల్లో పన్నుల ఆదాయం పెరగాలంటే ఆశించిన స్థాయిలో మున్సిపాలిటీల నిర్వహణ వుండాలని కలెక్టర్ తెలియచేశారు.

## అసమ్మతివాదులకు బుజ్జగింపులా..?

ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమావేశాలు..!

**తాడిపత్రి, మే12, ప్రభాతవార్త:**

వైసీపీ ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనంతపురం మండలం నారాయణపురం పంచాయతీ నాగిరెడ్డిపల్లి సమీపంలోని ఓ అతిథి గృహంలో ఆ పార్టీ కార్యకర్తలు, ద్వితీయ శ్రేణి నాయకులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ అసమ్మతి రాగం వినిపిస్తున్న గొంతులను సవరించడానికే ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. జిల్లాలో గత ఎన్నికల్లో 12 స్థానాలను కైవసం చేసుకున్న వైసీపీ ఆ స్థాయిని తగ్గించకుండా వీలైతే 14 స్థానాల్లో గెలుపుకు కృషి చేసే విధంగా మిగతా 4లో...



మంత్రిని కలిసిన చందన శివాజీ, వీఆర్ రామిరెడ్డి, వీఆర్ వెంకట్రామిరెడ్డి

## పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారాన్ని చేజిక్కించుకున్న వ్యక్తి ఎన్టీఆర్

- సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు
- బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారు
- 14న అనంతనగరంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు
- మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు



మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, మే 12 ప్రభాతవార్త**

.తెలుగుదేశం పార్టీని స్థాపించిన కేవలం 9 నెలలకే అధికారంలోకి తీసుకొచ్చిన వ్యక్తి నందమూరి తారక రామారావు అని, సమాజంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి నిరుపేదలకు అండగా నిలిచి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నగరంలోని టిడిపి జిల్లా కార్యాలంలో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కాలవ శ్రీనివాసులతోపాటు టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, రాష్ట్ర కార్యదర్శిలు ఆలం నరస నాయుడు, తలారి ఆదినారాయణ, సింగనమల ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ గౌస్ మొహిద్దీన్, జిల్లా అధికార ప్రతినిధులు సరిపూటి రమణ, మిగతా 4లో...

## ఆలయ అభివృద్ధికోసం గోనుగుంట్ల విరాళం



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న గోనుగుంట్ల



విరాళాన్ని ఆలయకమిటీ సభ్యులకు అందిస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, మే 12, ప్రభావతార్త ప్రతినిధి:**

పుట్టపర్తినియోజకవర్గంలోని బుక్కపట్నం మండలం యాదాలంక పల్లి నందు నూతనంగా నిర్మితమైన శ్రీపోతులయ్య స్వామి గుడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వెళ్ళిన గోనుగుంట్ల సూర్యనారాయణ ఆలయం అభివృద్ధి కోసం రూ.50 వేల విరాళం అందించారు. పోతులయ్య స్వామి గుడి విగ్రహ ప్రతిష్టకు విచ్చేసిన గోనుగుంట్లకు గ్రామస్తులు ఘనంగా స్వాగతంపలికారు. అనంతరం ఆయన స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కమిటీ పెద్దలకు విరాళం మొత్తాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నారా లోకేస్ 100 రోజుల యువగళం పాదయాత్రకు సంఘీభావంగా

## రాప్తాడు నియోజకవర్గంలో పాదయాత్రకు శ్రీకారం

- రాప్తాడు నియోజకవర్గంలో శ్రేణులంతా తరలి రావాలి
- లోకేష్ చేస్తున్న అలుపెరుగని యాత్ర గురించి రాష్ట్రమంతా చాటి చెబుతాం
- మాజీ మంత్రి పరిటాల సునీత పార్టీ శ్రేణులకు పిలుపు



మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో రాప్తాడు నియోజకవర్గంలో భారీ సంఘీభావం పాదయాత్రకు టీడీపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఇందులో భాగంగా మాజీ మంత్రి పరిటాల సునీత రాప్తాడు నియోజకవర్గ నేతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. నియోజకవర్గముఖ్య నాయకులు, వివిధ విభాగాల నాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు. జనవరి 27న మొదలైన పాదయాత్ర ఈ నెల 15వ తేదికి 100 రోజుల మైలురాయిని చేరనుందని పరిటాల సునీత అన్నారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా అదే రోజు ఉదయం 9 గంటలకు పాదయాత్ర మిగతా 4లో...

## ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఎస్ఆర్ విద్యా సంస్థలను సీజ్ చేయాలి

- ఏఐఎస్ఎ, ఎస్ఎఫ్ఐ నాయకులు



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుపుతున్న ఎస్ఆర్ విద్యా సంస్థలపైన చర్యలు తీసుకోవాలిన ఎస్ఆర్ కళాశాల ముందు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఈ కుళ్లాయిస్వామి జి.చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పృథ్వి, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వమ ఉందస్తు అడ్మిషన్లు నిర్వహించరాదని పేపర్ ప్రకటన ఇచ్చినప్పటికీ ఆ నిబంధనలను ఏ మాత్రం పట్టించుకోకుండా తుంగలో తొక్కుతూ ఎస్ఆర్ విద్యా సంస్థళ యాజమాన్యులు ముందస్తుగా అడ్మిషన్లు చేస్తూ విద్యా సంస్థల పేరుతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను అమ్ముతున్నారని మండి పడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అనంతపుంర నగర కార్యదర్శి రమణయ్య, నగర నాయకులు వంశీ మంజు, సమీర్, మారుతి మనోహర్, ఎస్ఎఫ్ఐ నాయకులు చంద్ర, రాజేష్, ముస్తఫా ఏఐఎస్బి నాయకులు నరేష్, అజయ్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## గోపూజతో ప్రారంభమైన నాగప్రతిష్ఠ కార్యక్రమం

**అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 12 ప్రభాతవార్త**



పూజలు నిర్వహించిన దృశ్యం

స్థానిక పాతూరులోని ఉమానగర్‌లో వున్న శ్రీశృంగేరి శారదాపీఠం శ్రీదత్తాత్రేయ ఆలయంలో నాగప్రతిష్ఠ కార్యక్రమాలను ప్రారంభించారు. ఉదయం ఆలయంలో నాగదేవతలకు గంగపూజ, గోపూజ, ఆదిదేవుడు వినాయకుని పూజలతో ప్రారంభించారు. ఆలయం ప్రాంగణంలో వేదికపైన కలశస్థాపన చేసి యాగశాలలో హోమాలను నిర్వహించారు. సాయంత్రం దీక్షా హోమం, వేదపండితులు మూలమంత్ర జపాలు, విగ్రహాలను జలాధివాసములో వుంచి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం స్వాధీనం

- విజిలెన్స్ సిఐ సాయిప్రసాద్



స్వాధీనం చేసుకున్న ప్రజా పంపిణీ బియ్యం

**శింగనమల, మే 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శింగనమల, గార్లదిన్నె రోడ్డు పక్కన శుక్రవారం ఉదయం ఒక తోటలో ప్రాంతీయ నిఘా, అమలు అధికారి సిఐ సాయి ప్రసాద్, ఎస్ఐ జైపాల్‌రెడ్డి స్థానిక రెవెన్యూ మండల అధికారులు, పంచాయితీ అధికారులతో కలిసి తనిఖీ చేయగా అక్రమంగా నిల్వ ఉంచిన 172 బస్తాల్లో నింపిన 84 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి, ముందస్తు భద్రతా చట్టపరమైన చర్యల నిమిత్తం ఈసియాక్ట్ 1955 నిబంధనల ప్రకారం సిఎస్‌డిటి శింగనమల వారికి స్వాధీనం చేశామని సిఐ సాయిప్రసాద్ పేర్కొన్నారు. తదుపరి నింధితుడు బియ్యం వ్యాపారి అయిన మన్నల క్రిష్ణమూర్తిపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

## జీవో 1 రద్దును స్వాగతిస్తున్నాం

**శింగనమల, మే 12 ప్రభాతవార్త**



టి.రామాంజినేయులు

రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలను అడ్డుకునే చీకటి జీవో నెంబర్ 1ని రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని సిపిఐ మండల కార్యదర్శి టి.రామాంజినేయులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంలో ప్రతిపక్షాలను అడ్డుకునేందుకు ఇటువంటి జీవోను తీసుకురావడాన్ని తాము వ్యతిరేకించామని న్యాయ వ్యవస్థ జీవోలను తప్పుబడుతున్నా ఇటువంటి జీవోను హైకోర్టు రద్దు చేయడం శుభ పరిణామం అని ఆయన పేర్కొన్నారు.

## ఇతర విభాగాలు మాదిరి ఉపాధ్యాయులకు పదోన్నతి ఛానల్ అమలు చేయాలి

- 15 రోజుల లోపల సమస్యల పరిష్కారం కాని పక్షంలో వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**

గత రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయులు పదోన్నతి ఛానల్ లేకుండా పదోన్నతులు లేక మనోవేదనకు గురవుతున్నారు. ఉపాధ్యాయులు అర్హత కలిగి, 25/30 సంవత్సరాలు బోధనా అనుభవం ఉన్నా పదోన్నతులు కల్పించడం లేదు. అయితే ఏ మాత్రం బోధన లేనప్పటికీ, ఏనాడు శుద్ద ముక్క పట్టని బోధనేతరులకు జెఎల్, డివైఇవో, డిఇఓ, ఆర్‌జెడిలుగా పదోన్నతి కల్పిస్తున్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులను కేవలం బోధనేతరులకి ఇస్తుండడం పట్ల ఉపాధ్యాయులు మానసిక వేతనకు లోనవుతున్నారని ఎన్‌టిపి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శిలు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. 15 రోజులలోగా ఉపాధ్యాయుల పదోన్నతి ఛానల్ అమలు పరచాలని కోరారు. పరిష్కరించని ఎడల ఉపాధ్యా ఆత్మ గౌరవ ఉద్యమం-2 మొదలు పెట్టడం జరుగుతుందని, ఉపాధ్యాయులకు న్యాంయ చేయకపోతే మహోన్నత ఉద్యమాన్ని నిర్మిస్తామని విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార యదర్శి, పాఠశాల విద్య ముఖ్య కార్యదర్శి, పాఠశాల విద్య సంచాలకుల వారికి మెయిల్ ద్వారా లేఖలు పంపించినట్లు తెలిపారు.

## మగ్గము, జర్దోసి ఉచిత శిక్షణ

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో శతజయంతి వేడుకల్లో భాగంగా 19-35 సంవత్సరాలలోపు మహిళలకు ఉపాధి కల్పించే నిమిత్తం బర్డ్ వారి సహకారంతో శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, అనంతపురం జిల్లా వారి ఆధ్వర్యంలో మగ్గము, జర్దోసి ఉచిత శిక్షణ కార్యక్రమం అతి త్వరతో శ్రీ సత్యసాయి భజన్ మందిరము, అరవిందనగర్‌లో ప్రారంభించుటకు నిర్ణయించడం జరిగింది. కావున మహిళలు 8వ తరగతి ఉత్తీర్ణత అయి, 19-35 సంవత్సరాలలోపు యండి ఆధార్ నం, టిసి జిరాక్స్ కాపి, రెండు కలర్‌ఫోటోలు తీసుకుని, దరఖాస్తు చేసుకోదలచినవారు శ్రీ సత్యసాయి భవన మందిరం, అరవిందనగర్‌లో 2 నుంచి 15 ఉదయం 9 గంటలకు నమోదు చేసుకోవాలి. తరగతులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకని, కాల వ్యవధి 40 రోజులు మాత్రమే. ఉచిత మధ్యాహ్న భోజన వసతి కలదు. రాను పోనుచార్జీలు విద్యార్థులే భరించాల్సి ఉంది. ఇతర వివరాలకు 9441665127లో సంప్రదించాల్సి ఉంది.

## అర్హులైన రైతులందరికీ ప్రభుత్వ పథకాలు చేరాలి



మాట్లాడుతున్న ఎంపిపి చిట్రెడ్డి జయలక్ష్మి సత్యనారాయణరెడ్డి

**రాప్తాడు, మే 12 ప్రభాతవార్త**

మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశాన్ని వ్యవసాయ అధికారి శుభకర ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాప్తాడు ఎంపిపి చిట్రెడ్డి జయ లక్ష్మి సత్యనారాయణరెడ్డి, వైఎస్ ఎంపిపి బోయ రామాంజినేయులు, అగ్రికల్చర్ కమిటీ చైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు భరోసా సిబ్బంది గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలను తెలియజేసి సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం అమలు పరుస్తున్న పథకాలు రైతులందరికీ చేరేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి, అదే విధంగా రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉండాలన్నారు. ఖరీఫ్ సీజన్ 2023కి సంబంధించి ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న సబ్సిడి వేరుశెనగ విత్తన కాయలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు. వ్యవసాయ అధికారి శుభకర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం సాగు అయిన పంటలలోయాజమాన్య పద్ధతులను తెలియజేశారు. అదే విధంగా పంట నమోదు ప్రక్రియను ప్రతి రైతు భరోసా కేంద్రంలో నమోదు చేసుకుంటేనే వ్యవసాయ శాఖలో అమలవుతున్న పథకాలు వస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కమిటీ సభ్యులు, ఆర్‌బికె సిబ్బంది, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరంచండి

**రాప్తాడు, మే 12 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న సిబ్బంది

104లో పని చేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత లేకపోవడం వలన, అరా.. కొరా జీతాలతో కుటుంబాలను పోషించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఎపి 104 ఎంఎంయు ఎంప్లాయీస్ యూనియన్ మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం రాప్తాడు మండలంలోని 104 ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 104లో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఎపి 104 ఎంఎంయు ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏడు రోజులుగా ఆయా జిల్లా, మండల పరిధిలోని నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 104 డీఈఓ మానస, కిషోర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు



సమావేశంలో మాట్లాడుతున్న రెడ్డి సంఘం నాయకులు

**అనంతపురం ఓల్డ్‌టౌన్, మే 12 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పురస్కారాలు అందచేస్తామని రెడ్డి సంఘం నాయకులు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు గట్టిరెడ్డి భయపరెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరెడ్డిలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పలు సంక్షేమ సేవ పోరాట కార్యక్రమాలు నిర్వహించామన్నారు. రైతు దినోత్సవం పురస్కరించుకుని రైతులను, విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రోత్సహించే విధంగా పురస్కారాలు అందచేశామన్నారు. ఈ ఏడాది పది, ఇంటర్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందచేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. 10వ తరగతిలో స్టేట్ సిలబస్ 550 మార్కులు, సెంట్రల్‌సిలబస్ 500 మార్కులు, ఇంటర్మీడియట్‌లో 900 మార్కులు పైన వచ్చిన విద్యార్థులు ప్రతిభా పురస్కారాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు నగరంలోని రైల్వేస్టేషన్ వద్ద వున్న ఇండియన్ బ్యాంకుపైన వున్న ఆంధ్రప్రదేశ్ రెడ్డి సంఘం కార్యాలయంలో కానీ, 9059089095, 9440944812, 8500455001కు సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రిటైర్డ్ ఫైర్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి మధుసూదనరెడ్డి, జిల్లా సలహాదారులు పాటిల్ రామకృష్ణారెడ్డి, చవ్వ హనుమంతరెడ్డి, నగరాధ్యక్షులు డి.హనుమంతరెడ్డి, యువజన విభాగం నాయకులు గుగ్గిళ్ల రాజశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 1ను హై కోర్టు రద్దు చేయడం జగన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిది

**అనంతపురం అర్బన్, మే 12 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఈటె స్వామిదాస్

రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన జీవో నెంబర్-1ను ఏపి హైకోర్టు రద్దు చేయడం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని తెలుగుదేశంపార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాస్ ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం కావాలనే దేశంలో ఎక్కడా లేని విధంగా జీఓ నెంబర్ 1ను తీసుకురావడం జరిగిందన్నారు. బ్రిటీష్ కాలం నాటి జీవోలతో ప్రతిపక్షాలను అడ్డుకునే ప్రయత్నాలకు శ్రీకారంచుట్టారన్నారు. దీన్ని టిడిపి అధినేత చంద్రబాబుపైనే ప్రయోగించారన్నారు.

## జిల్లా గ్రంథాలయంలో 5వ రోజు కార్యక్రమాలు



కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**

జిల్లా గ్రంథాలయ సంస్థ, అనంతపురం అధ్యక్ష కార్యదర్శిల వారి అధ్యక్షతన పని చేయుచున్న శాఖ గ్రంథాలయాలు, జిల్లా కేంద్ర గ్రంథాలయం అనంతపురంలో శుక్రవారం ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో నిర్వహిస్తున్న 5వ రోజు 84 మంది విద్యార్థులు హాజరు అయినారు. ఈ రోజు సమ్మర్ క్యాంపులో సంస్థ కార్యదర్శి పి.రమ, ఉప గ్రంథాలయ అధికారిని, వి.సుబ్బరత్నమ్మ గ్రంథాలయ సిబ్బంది. ఇంతియాజ్, కావేరి, నాగమణి, మల్లికార్జున, ఉజ్జినేశ్వరి, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఆక్రమణలను తొలగించి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తాం: ఈఓఆర్‌డి శశికళ



జాతీయరహదారి ప్రక్కన ఆక్రమణలను తొలగిస్తున్న దృశ్యం

**పామిడి, మే 12 ప్రభాతవార్త**

ఆక్రమణలను తొలగిస్తూ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఈఓఆర్‌డి శశికళ పేర్కొన్నారు. ఈఓఆర్‌డి శశికళ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బది శుక్రవారం జాతీయరహదారి ప్రక్కనున్న కాలువలపై ఆక్రమణలను తొలగిస్తూ డ్రైనేజీ పనులను చేపట్టారు. కాలువలు ఆక్రమణలకు గురికావటం డ్రైనేజీ కాలువలు అస్థవ్యస్థంగా మారటం కారణంగా కురుస్తున్న వర్షాలకు మురుగునీరు రోడ్లపై పారుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈక్రమంలో ఆక్రమణలను తొలగిస్తూ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలని నిర్ణయించిన ఈఓఆర్‌డి శశికళ గ్రామపంచాయతీ సిబ ్బందితో కలిసి జాతీయరహదారి ప్రక్కన కాలువపై ఆక్రమణలను తొలగిస్తుండటం గమనార్హం. డ్రైనేజీని నిర్మూలించి పట్టణాభివృద్ధికి పాటుపడుతామని ఆమె వెల్లడించారు.

## వివాహ వేడుకలకు హాజరైన బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, మే 12 ప్రభాతవార్త**



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న శ్రావణిశ్రీ

మండలపరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన బాలన్న కుమారుడు శివయ్య వివాహ వేడుకకు శుక్రవారం టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండారు శ్రావణిశ్రీ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆమె వెంట టీడీపీ నాయకులు చిన్న జలాలపురం సుధాకర్,మహేష్, చంద్రశేఖర్, సురేష్, మధు, కృష్ణ పాల్గొన్నారు.

## నాణ్యమైన వేరుశనగను సరఫరా చేయండి



సమావేశంలో మాట్లడుతున్న ఎంపీపీ సునీత

**బుక్కరాయసముద్రం మే 12 ప్రభాతవార్త**

ఖరీఫ్ సాగులో రైతులకు అందజేయు సబ్సిడీ వేరుశనగ నాణ్యమైన విత్తనాలను సరఫరాచేయాలని ఎంపీపీ దాసరి సునీత,వ్యవసాయశాఖ సలహా మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య సంబందిత అదికారులను ఆదేశించారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయశాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ సలహా మండలి అధ్యక్షులు పెద్దకొండయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు రైతులకు కావలసిన వేరుశనగకాయల్లో కె 6 2300 కింటాళ్ళ,కె 1812(లేపాక్షి) 50 క్వింటాలు అందు బాటులో ఉన్నాయన్నారు.పూర్తి ధర 9300 కాగా ప్రభుత్వం అందిస్తున్న 40శాతం సబ్సిడీతో రూ.3720 పోనూ రూ. 5580లతో గరిష్టంగా ప్రతి రైతుకు 3 బ్యాగులు అందజే స్తా మన్నారు. వ్యవసాయశాఖ ఏడిఏ వెంకటరాముడు మాట్లడుతు సోమవారం నుండి రైతుభరోసా కేంద్రల్లో రిజిస్ట్రేషన్ పక్రియ కొనసాగుతుందన్నారు.వాటితోపాటు పచ్చిరొట్టె విత్తనాలు 50శాతం సబ్సిడితో అందజేస్తామన్నారు.డ్రోన్ స్ప్రేయర్ లకు సంబందించిన వ్యవసాయ డిప్లమా విద్యా,డిగ్రీ చదివిన నిరుద్యోగులకు పైలట్ శిక్షణ గుంటూరు లాంఫారంలో ఇప్పించి పాసుపోర్టు కూడ అందజేస్తామన్నారు.ఆసక్తిగలవారు తమ పేర్లను రైతుభరోసాకేంద్రంలో నమోదుచేసుకోవాలన్నారు.పశువర్ధకశాఖ ఏడీఏ రత్నకుమార్ మాట్లడుతూ మొబైల్ అంబులెన్సు 1962 సేవలను రైతులు వినియోగించుకోవాన్నారు. గొర్రెలకు వచ్చే వ్యాదుల పై అవగాహన కల్పించారు.మార్కుఫెడ్ మేనేజర్ పిన్నేశ్వరి మాట్లడుతు రైతులకు కావలసిన ఎరువులు రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. మొక్కజొన్న మద్దతుధర రూ,1962 తో కొనుగోలు చేస్తామన్నారు.ఎంఐఎఓ మాట్లడుతు డ్రిఫ్ నకు ఈ ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ ప్రారంబించామన్నారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల వ్యవసాయశాఖ అదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,విద్యుత్‌శాఖ ఎఇ ప్రతాఫ్,రైతుభరోసా ఇన్‌చార్జులు తదితిరులు పాల్గొన్నారు.

## యల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీ ఎంపిక

**అనంతపురం కల్చరల్, మే 12 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న అధ్యక్షులు భాస్కర్‌బాబు

ప్రసిద్ధిగాంచిన బంగారు వీధిలోని బంగారు యల్లమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీని శుక్రవారం ఎంపిక చేశారు. ఈ కమిటీ ఎంపికకు ప్రకాష్ ఆచారి అధ్యక్షత వహించారు. నూతన కమిటీ అధ్యక్షులుగా పంచవృత్తుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు విబి భాస్కర్‌బాబును ఎంపిక చేయగా, ప్రధాన కార్యదర్శిగా మహేష్ ఆచారి, కోశాధికారిగా రవి ఆచారిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విబి భాస్కర్‌బాబు మాట్లాడుతూ.. ఎంతో పురాతనమైన యల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీకి తనను అధ్యక్షులుగా ఎంపిక చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ దేవాలయం రానున్న రోజుల్లో అభివృద్ధి చెందేందుకు తనవంతు కృషి చేస్తానని భాస్కర్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పూజారులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కరవు జిల్లా కరువు జిల్లా ఇలాంటి జిల్లాలో, శ్రీచైతన్య, నారాయణ, కేశవరెడ్డి, మాంటిస్సోరి, ట్రిల్లర్, ఎజిఎస్, రఘుసైనిక్, మణిపాల్, హైదరాబాద్ పబ్లిక్, గ్లోబర్, ఎస్ఆర్, అనంతలక్ష్మి, ఈఆర్ఎ లాంటి కార్పోరేట్ విద్యా సంస్థలు టెక్నో, ఈ టెక్నో, సి-బ్యాచ్ తదితరులు నిబంధనలకు విరుద్ ంగా అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని వారు తెలిపారు. కావున విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి పరుశురామ్, కార్యదర్శి ఎస్.లక్ష్మినరసింహా, బి.చంద్ర బూమిళరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ నేతలు కె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలపై ధర్నా

**అనంతపురం న్యూటౌన్, మే 12 ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు విహెచ్‌పిఎస్ ఆధ్వర ంయలో భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి మ ఉఖ్య అతిథులుగా విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అన్నం చిన్నసుబ్బయ్య యాదవ్ విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్నలు పాల్గొని మాట్లాడారు.. రాష్ట్ర ప్రభుత్వం జగన్ కాలనీలో ప్రత్యేకంగా దివ్యాంగులకు గృహ నిర్మాణంచేపట్టాలని, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీ చేయాలని ధరలకు అనుగుణంగా 6వేల పెన్షన్ పెంచాలని, ఓహెచ్ రోస్టర్ పాయింట్లను టాప్ టెన్‌లో పెట్టాలని, బ్యాంకులో ఎలాంటి షూరిటీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని వికలాంగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న అనంతపురం ఉమ్మడి జిల్లా ఎడిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని మ్యారేజ్ ఇన్‌సెంటివ్ ఎటువంటి షరతులు లేకుండా మంజూరు చేయాలని, భూమిలేని వికలాంగులకు ఒక్కొక్కరికి 5 ఎకరాల చొప్పున ఇవ్వాలని, 2016 వికలాంగుల హక్కుల చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేయాలని తదితర డిమాండ్లను చేశారు. ధర్నా కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ఎంఎస్‌పి ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు సామ్రాట్ మధు, జిల్లా కోకన్వీనర్ బండారు కదిరప్ప, ఎంఎస్‌పి నాయకులు శ్రీరాములు, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు స్వాతంత్ర్య కుమార్ జిల్లా నాయకురాలు సునితమ్మ, శాంతిని విహెచ్‌పిఎస్ జిల్లా మహిళ ఆధ్యురాలు జయమ్మ, వరాలమ్మ, విహెచ్‌పిఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి, విహెచ్‌పిఎస్ అనంతురం జిల్లా అధ్యక్షులు సివరుద్ర, పుట్టపర్తి జిల్లా అధ్యక్షులు సోరప్ప, ప్రధాన కార్యదర్శి రంగనాథ్, జల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మసముద్రం తిప్పేస్వామి, కలమండలి అధ్యక్షులు పుల్లన్న నగర కమిటీ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, విహెచ్‌పిఎస్ నాయకులు శ్రీరాములు, వెంకటేష్, ఆంజినేయులు, సంగప్ప, గజేంద్ర, బాలిరెడ్డి, నాగేంద్ర, వీరారెడ్డి, చౌదప్ప తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రాయితీ వేరుశెనగ విత్తనం అందిస్తాం

- మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్
- బ్యాంక్ మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి : రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ వెంకటేశ్వరప్రసాద్ యాదవ్

**అనంతపురం రూరల్,మే12ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలంలోని రైతులందరికి ఆర్‌బికేలో రాయితీ వేరుశెనగ విత్తనంను అందిస్తామని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు.శుక్రవారం అనంత కృషి భవనంలో వ్యవసాయ సలహా మండలి సర్వసభ్య సమావేశంలో ఏఓ వెంకటేశ్వరప్రసాద్ సమావేశం నిర్వహించా.ఈ సమావేశానికి అతిధులుగా సలహా మండలి చైర్మన్ సుబ్బారెడ్డి,ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య హజరైయ్యారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ అనంత రూరల్ మండలంలోని రైతులందరికి ప్రభుత్వం అందించే రాయితీ వేరుశెనగ విత్తనంను ఆర్‌బికేలలో అందిస్తామని ఒక క్వింటా వేరుశెనగ విత్తన పూర్తి ధర రూ.9300 కాగాఅందులో సబ్సిడీ రూ.3720 పోగా రైతులు చెల్లించవలసిన ధర రూ.5580లుగా ప్రభుత్వం నిర్ణయించదన్నారు. అదే విధంగా ప్రతి ఆర్‌బికేలో సిబ్బంది వేరుశెనగ విత్తన లోడ్‌ను పరిశీలించి రైతులు ఒప్పుకుంటేనే తరువాతనే విత్తనం దించుకోవాలన్నారు. అదే విధంగా ప్రభుత్వం అందించే ప్రతి రాయితీని,సంక్షేమ పథకాలను రైతులకు అందించడం జరుగు తుందన్నారు. ఒకటోవ రోడ్డులోని ఏడిసిసి బ్యాంక్ మేనేజర్ రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ అమౌంట్ అందించకుండా రైతులను నోటీకి వచ్చినట్లు మాట్లా డడం జరుగుతుందని కావున ఆమెపైన చర్యలు తీసుకుని వెంటనే తొలగించాలని రైతులు సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకరావడంతో ఈ విషయంను మేము పై అధికారుల దృష్టికి తీసుకపోయి మీకు తగ్గిన న్యాయం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓలు ప్రసాద్,మురళి,వెటర్నీ డాక్టర్ ఉషా సలహా మండలి సభ్యులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు

**ఆత్మకూరు మే 12 ప్రభాతవార్త**



అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

మండల పరిధిలోని తలుపూరులో ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మహిళలకు లింగనిర్ధారణ,చట్టం, అవశ్యకతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది మాట్లాడుతూ గర్భిణులకు లింగనిరా ్ధరణ పరీక్షలు చేయడం నేరమని చెప్పారు.లింగ నిర్ధారణ జరగకుండా చూసేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటుచేసినట్లు తెలిపారు.పిల్లలకు యుక్త వయస్సు రాకుండా వివాహాలు చేయవద్దని సూచించారు.పిల్లలను వివక్ష లేక్కుండా పెంచాలని కోరారు. లింగనిర్ధారణ పరీక్షలు జరగకుండా చూసే బాధ్యత గ్రామ కమిటీలదేన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది,సర ంచ్ ఓబులేసు,ఈఓఆర్డీ సత్యబాబు,ఆశావర్కర్లు,తదితరులు పాల్గోన్నారు.

## జీవో-1 ను రద్దుచేయడంపై సీపీఐ హర్షం

**ఆత్మకూరు మే 12 ప్రభాతవార్త**



రామకృష్ణ

భారత రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా ఎపిలో వైసీపీ ప్రభుత్వం విడుదల చేసిన చీకటి జీవో నెంబర్ వన్‌ను హైకోర్టు కొట్టివేయడంపై సీపీఐ పార్టీ మండల నాయకులు హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి పక్షపార్టీలను అడ్డుకునే చీకటి జీవో నెంబర్ ఒక్కటిని రద్దు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలు ఇలాంటి జీవోలను తప్పుపడుతూనే ప్రభుత్వం ఇచ్చిన జీవోను హైకోర్టు రద్దుచేయడం వైసిపి ప్రభుత్వానికి చెంపదెబ్బయని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ఆంక్షలు విధిస్తున్నావుని మండిపడ్డారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంఎల్ఎ రామకృష్ణ పోరాట పటిమతో జీవో-1ని రద్దు చేయడం ఎంతో శుభపరిమాణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల సిపిఐ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గోన్నారు.

## జీవో-1 ని రద్దు చేయడం హర్షనీయం

**శింగనమల, మే 12 ప్రభాతవార్త**



డేగల కృష్ణమూర్తి

ప్రతిపక్షాలను అడ్డుకునే జీవో నెంబర్ 1ని కోర్టు రద్దు చేయడాన్ని అనంతపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, ప్రాథమిక హక్కులకు విరుద్దంగా ఉన్న ఈ జీవో రాష్ట్రంలో సభలు, రోడ్‌షోలు, ర్యాలీలపై ఆంక్షలు విధించడాన్ని కోర్టు కొట్టి వేయడం సంతోషకరమని, ఇలాంటి జీవోల వల్ల ప్రతిపక్షాలను అడ్డుకోవాలని చూడటం మంచి పద్దతి కాదన్నారు.

# శ్రీవారి ఉత్సవమూర్తులకు భక్తిశ్రద్ధలతో చక్రస్నానం

### - వైభవంగా శ్రీ లక్ష్మినసింహుని శయనోత్సవం - స్వామివారి దర్శనానికి ఎగబడ్డ భక్తజనం



శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తుల చక్రస్నానం నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సమూర్తులు

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పెన్నహోబిళంలో జరుగుతున్న శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహోత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం బహుళ సప్తమి శుక్రవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామివార్ల ఉత్సవ విగ్రహాలకు చక్రస్నానం, వసంతోత్సవ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం సుప్రభాతం, మహాభిషేకం, అలంకరణ, అర్చన, ఉత్సవ నిత్యహోమ కార్యక్రమాల అనంతరం ప్రధానాలయం నుండి ఉత్సవమూర్తులను మేళతాళాలతో కొండ క్రింద వెలసిన శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవారి ఆలయం ముందుగల లక్ష్మమ్మ మంటపం వద్దకు చేర్చి మంటపానికి ప్రక్కనేగల కోనేరు నుండి జలాన్ని తీసుకొచ్చి చక్రస్నానం నిర్వహించారు. అనంతరం అర్చకులు వసంతోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించగా స్వామివారి పల్లకీ మోసేవారితోపాటు భక్తులు రంగునీళ్ల చల్లుకున్నారు. రాత్రి ధ్వజావరోహణ కార్యక్రమం అనంతరం శ్రీవారి శయనోత్సవం వైభవంగా జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన ఉత్సవమూర్తులను ఊయల్లో కొలువుదీర్చి శయనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా క్షేత్రంలో దాసంగాల సందడి కొనసాగగా స్వామివారిని దర్శించుకోవడానికి వివిద ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు బారులు తీరి కనిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు ద్వారకనాధాచార్యులు, బాలాజీచార్, గుండుస్వామి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కాగా శనివారం పెన్నహోబిళం నుండి శ్రీవారి ఉత్సవమూర్తులను ఆమిద్యాల గ్రామానికి చేర్చడంతో బ్రహోత్సవాలు ముగియనున్నాయి.



శ్రీవారి శయనోత్సవం దృశ్యం

# నాడు నేడు పనులను సత్వరమే పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ ఆరుణ్ బాబు



పనులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

**అమరాపురం,మే 12,ప్రభాతవార్త:**

మండలంలో నాడు నేడు పనులను సత్వరమే పూర్తి చేయాలని సత్య సాయి జిల్లా కలెక్టర్ ఆరున్ బాబు స్థానిక అధికారులను అదేశించారు.మండలంలో నాడు నేడు పనులు మరియు మండలంలోని ప్రధాన సమస్యలపై పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ సమక్షంలో తాసిల్దార్ కార్యలయం నందు ఇంచార్జ్ తాసిల్దార్ కరుణాకర్,ఎంపీడీఓ మునిస్వామి,ఎంఈఓ సత్యనారాయణ,హౌసింగ్ ఎఈ గణేష్,వ్యవశాయ అధికారి మంజునాథ్ తదితరులతో శుక్రవారం కలెక్టర్ సమిక్షనిర్వహించారు.నాడు నేడు పనులు జరుగుతున్న వివరాళను ఎంపీడీఓ,ఎంఈఓ ద్వారా అడిగి తెసుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను స్థానిక ప్రజాప్రతినిదులు ఎంపీపీ ఈరన్న,బి.ఆర్.నరసింహమూర్తి,వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి,ఎంపీటీసీలు హనుమంతరాయు,నారాయణ, చేంచప్ప,నరసింహమూర్తి,సర్పంచ్ ఈరన్న.జితేంద్ర తదితరులు మండలంలోని ప్రదాన సమస్యలను కలెక్టర్ దృష్టికి తిసుకెళ్లారు.వాటర్ సెడ్ ఫతకం క్రింద ఫారం పండ్లను తీసి మూడు సంవత్సరాలు గడచిన 30 లక్షల బిల్లులు రాలెదని, అమరాపురం నుండి విరపసముద్రం రోడ్డు,బసవనపల్లి శివరంలో 11కెవి విద్యుత్ లైన్ తోలగింపు,శివరం పంచాయితీలో 2కల్వర్టు లనుఏర్పాటు, పులికుంట రోడ్డు,అలదపల్లి,కనకనపల్లిలలో కర్ణాటక బార్డ్‌కు రోడ్డు ఏర్పాటు,జగనన్న కాలనీల సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకెళ్లడంతో,సంబందిత అధికారులతో మాట్లాడి పరిస్కరిస్తామని పేర్కొన్నారు.తమ్మనేపల్లి గ్రామంలో నాడు నేడు పనులు జరుగుతున్న ప్రతమిక పాఠశాల భవన నిర్మాణంను జిల్లా కలెక్టర్,సబ్ కలెక్టర్ పరిశీలించారు.పనుల నాణ్యతను పరిశీలించి త్వరలో భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని అదేశించారు.ఈ కార్యక్రమం నందు సర్పంచ్ సదానంద్ గౌడ్,ఆర్ఐ అక్కిదేవి,గ్రామ కార్యదర్శి శర్మ,శ్రీరాములు,ఎస్ఎస్ఈ ఇంజనీర్ ఇర్ఫాన్,సచివాలయ ఇంజనీర్లు పాల్గొన్నారు.

# 17న శతజయంతి వేడుకలకు భారీ స్థాయిలో తరలిరండి

### - మడకశిర టీడీపీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి



సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం

**అమరాపురం,మే 12,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని మాజి జడ్పిటిసి నరసింహమూర్తి ఇంటి అవరనంలో టిడిపి పార్టీ కార్యకర్తల సమావేశం మండల కన్వీనర్ గణేష్ అధ్వార్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మడకశిర టీడీపీ ఇంచార్జ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తిలు పాల్గోన్నారు.ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ విశ్వవిఖ్యాతగా పేరు గాంచిన ఎన్టీఆర్ శతజయంతీ వేడుకలను ఈ నెల 17వ తేది సాయంత్రం నాలుగు గంటలకు మడకశిరలోని యాదవ కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు అచ్చం నాయుడుతో పాటు ఉమ్మడి జిల్లాలోని టీడీపీ ముఖ్య నేతలు జిల్లా స్థాయి శతజయంతీ వేడుకలకు హాజరవుతారని అయన పేర్కొన్నారు.మడకశిర నియోజకవర్గంలో పార్టీలో నెలకొన్న విబేదాలను రూపుమాపడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అయన పేర్కొన్నారు.ప్రాణమున్నంత వరకు ప్రజల కోసమే పని చేస్తానని ఈ సందర్బంగా తెలియజేశారు.గత నాలుగు సంవత్సరాలుగా జగన్ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిపై పోరాడి టీడీపీని బలోపేతం చేసిన నాయకులకు, కార్యకర్తలకు అభినంధనలు తెలిపారు.తనకు ఇంచార్జ్ పదవిని చంద్రబాబు,అచ్చం నాయుడులు కేటాయించారని, అయితే పార్టీకి నమ్మకద్రోహం చేసిన,స్వార్తపరులు టీడీపీ జిల్లా అధ్యక్షులు పార్థసారథిపై ఆరోపనలు చేయడం చాలా ధురదృష్ట కరం అన్నారు.జిల్లాలోని కార్యకర్తల కోసం పనిచేసే వ్యక్తి పార్థసారథి అని,అందులో అతని ద్వార లబ్ధిపోంది ఆరోపనులు చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.శతజయంతీ వేడుకలను ప్రపంచ స్థాయిలోనే నిర్వహించడానికి కృషి చేస్తున్న తరుణంలో మడకశిరలో భారి స్థాయిలో శతజయంతీ వేడుకలను 17వ తేదిన నిర్వహించడానికి ప్రతి గ్రమం నుండి పసుపురంగుకలిగిన డ్రస్సులతో మహిళ,పురుషా, నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు.అదేవిదంగా రాష్ట్రకార్యదర్శిడాక్టర్ శ్రీనివాస మూర్తి, మాజిజడ్పిటిసి నరసింహమూర్తిలు మాట్లడుతూ జిల్లా అధ్యక్షులు బి.కె.పార్థసారథిని విమర్శించడం పట్ల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో విమర్శించిన నాయకులు ఎమ్మెల్యేటికెట్‌కోసం పార్థసారథికృషి ఎంతనైనా ఉందన్నారు.ఈ కార్యక్రమం నందు మాజి మండల కన్వీనర్ శివరుద్రప్ప,సీనియర్ నాయకులు మల్లికార్జున, డాక్టర్ క్రిష్ణమూర్తి,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్,సుబ్బరాయుడు, మాజిఎంపీపీ కృష్ణ మూర్తి, నగోనపల్లి మంజునాథ్, గోళ్లమారనపల్లి రామ చంద్ర,తులుగు యువత ఉపాధ్యక్షులు రఘు,టీఎన్ఎస్ఎప్ కార్యదర్శి నవిన్,శివకుమార్ యాదవ్,శివరాజ్ యాదవ్,నిరంజన్, దుబ్బర్లపల్లి శివకుమార్,రవి,క్రిష్ణ మూర్తి, ప్రధాన కార్యదర్శి జయరామప్ప,గౌడరంగప్ప, శ్రీనివాస్,మాజి ఎంపీటిసి శివకుమార్,రామన్న,ఎంపిటిసిలు నగేష్, ఓంకారస్వామి,కుమారస్వామి,సర్పంచ్‌లు లోకేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసం అందరూ పని చేయాలి

### - సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే మాలగుండ్ల



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**గోరంట్ల,మే 12,ప్రభాతవార్త:**

అధికారులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు ప్రజా సంక్షేమం కోసం నడుం బిగించాలని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ పేర్కొన్నారు. పట్టణంలో మండల ప్రజా పరిషత్ కార్యలయంలో శుక్రవారం ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఎంపిపి ప్రమిలమూర్తి,ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా,తహశీల్దార్ రంగనాయకులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజా సమస్యలపై పని చేయాలని పట్టణంలో కాయగూరల మార్కెట్ రోడ్డు వెడల్పు కోసం అధికారులు నోటీసులు అందించి రోడ్డు వెడల్పు చేస్తున్నారని,గంగంపల్లి వయ పెడవల్లి వరకు రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని,ఇంకా ఏవైనా రోడ్డు సమస్యలు ఉంటే ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి పరిష్కరిస్తామని జడ్పిటిసి పాలే జయరాం నాయక్ మాట్లాడుతూ..గతంలో గోరంట్లలో సబ్ రిజిస్టర్ ఆఫిస్ ఉండేదని ఇప్పుడు భూములను రైతులు విక్రయాలు జరపాలన్న కొనాలన్న చిలమత్తూర్‌కు వెళ్ళవలసి వస్తోందని అదేవిదంగా రైతులకు సంబందించిన గడ్డి వాములు,పూరి గుడిసెలు అగ్నికి అహుతి అవుతున్నాయని ఫైర్ స్టేషన్ గోరంట్లలో ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ ఫైర్ స్టేషన్,సబ్ రిజిస్టర్ కార్యాలయాలను ఏర్పాటుకు కృషిచేస్తానని తెలిపారు.అనంతరం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజలకు అందిస్తున్న 2022.2023 సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఎమ్మెల్యే మాలగుండ్ల ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలంలోని సర్ప ంచ్‌లు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# ఉండబండ వీరభద్రస్వామిను దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

### -ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించగా తీర్థప్రసాదాలు అందించిన అర్చకులు



ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌ను శఠగోపంతో ఆశీర్వదిస్తున్న అర్చకుడు

**ఉరవకొండ, మే 12 ప్రభాతవార్త**

ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పయ్యావుల కేశవ్ శుక్రవారం విడపనకల్లు మండల పరిధిలోని ఉండబండ గ్రామంలో వెలసిన వీరభద్రస్వామి వారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే అర్చకులు ఆలయ సాంప్రదాయం మేరకు స్వాగతం పలుకగా ఆయన వీరభద్రుడికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. అర్చకులు ఎమ్మెల్యేలు స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు.

# సర్వజన ఆసుపత్రి స్టాఫ్ నర్సు శ్రీదేవికి మధర్‌థెరిస్సా సేవా పురస్కారం-2023

### - మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పురస్కారం ప్రధానం



పురస్కార గ్రహీత శ్రీదేవి

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో**

నర్సులంటే సేవకు ప్రతీక.. వారికి కులం ఉండదు.. మతం ఉండదు.. పేద.. ధనిక తేడా ఉండదు.. కేవలం రోగకి సేవలంధించడమే వారి ధ్యేయం. అలాంటి పవిత్రమైన వృత్తికి శక్తికి మించి న్యాయం చేయడమే కాకుండా సామాజిక సేవలో కూడా అలుపెరుగకుండా పని చేస్తున్నారు. సర్వజన ఆసుపత్రి స్టాఫ్ నర్సు శ్రీదేవి. నిస్సహాయ స్థితిలో ఉన్న ఎంతో మంది అభాగ్యులను, అనాధలను చేరదీసి వారికొచ్చిన జబ్బులను నయం చేసే వరకు తల్లిలా అండగానిలిచారు. శ్రీదేవి.ప్రభుత్వ ఆసుపత్రిలో దిక్కులేని వారికి అండ ఎవరంటే.. ఆమె వైపు చూసేంతగా మారారు. అంతే కాకుండా సమాజంలో పేదరికం, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి అండగా నిలిచేందుకు ఫ్రెండ్స్ గ్రూపును ఏర్పాటు చేశారు. తన స్కూల్‌ఫ్రెండ్స్‌తో కలిసి గ్రూప్ ఏర్పాటు చేసి .. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఆమె చేసిన సేవలను ఎంతో మంది కొనియాడారు. కొన్ని సార్లు ఆమెకు సమస్యలు తెఇచ్చ పెట్టినా.. లెక్క చేయకుండా ఆ సేవలుకొనసాగించారు. ఇప్పటికే ఎంతో మంది నుంచి ప్రశంసలు, పురస్కారాలు అందుకున్న కొనమనేటి శ్రీదేవికి మరో పురస్కారం లభించింది. మనం ఫౌండేషన్ వారు ప్రతి యేటా ప్రతిష్టాత్మకంగా అందించే మధర్‌థెరిస్సా సేవా పురస్కారం-2023ను అందజేశారు. వైఎస్ఆర్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన మనం ఫౌండేషన్ ప్రతి ఏటా ఒకరికి ఈ పురస్కారాన్ని అందజేస్తుంటారు. ఈసారి అనేక మంది చేసిన సేవా కార్యక్రమాలు పరిశీలించిన తరువాత శ్రీదేవికి ఈ పురస్కారాన్ని అందజేశ్వారు. మనం ఫౌండేషన్ ఛైర్మన్ చక్రవర్తి ఇతర ప్రముఖుల చేతులమీదుగా ఈ పురస్కారాన్ని అందజేశారు. తాము గతంలో ఎంతో మంది ఈ పురస్కారాలు అందించామని, కానీ ఇంతటి సేవా చేసిన మహిళను ఎక్కడా చూడలేదన్నారు. పలువురు ప్రముఖులు, తోటిసిబ్బంది పురస్కారగ్రహీత శ్రీదేవికి శుభాకాంక్షలు, ప్రశంసలతో ముంచెత్తారు. తాను ఏ రోజు ఇలాంటి వాటిని ఆశించి చేయలేదని, తన కంటికి ఎవరు ఇబ్బందులుకనిపించినా స్పందిస్తున్నానని శ్రీదేవి చెప్పారు. తాను ఇలా చేసేందుకు తోటి సిబ్బంది, కుటుంబ సభ్యులసహకారం ఎంతగానో ఉందన్నారు.

## అష్టోత్తర శకుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞం

**అనంతపురం, మే 12 ప్రభాతవార్త బ్యూరో**



అష్టోత్తర శకుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞంలోని దృశ్యం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలోని ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన అష్టోత్తర శకుండాత్మక చండీ, రుద్ర, రాజశ్యామల, సుదర్శన సహిత శ్రీ లక్ష్మి మహా యజ్ఞం పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం స్వామి ఆశీస్సులను, వేద పండితులు అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి.ఉషాశ్రీచరణ్ పాల్గొన్నారు.

# గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**కనగానపల్లి, మే 12 ప్రభాతవార్త**

మండలంలోని నరసంపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు గ్రామ పంచాయతీ ఇన్‌చార్జ్ బుల గొండ ముత్యాలు నూతన గృహ ప్రవేశానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్ నాథ్‌రెడ్డి, జడ్పిటిసి మారుతిప్రసాద్, ఎంపిటిసిలు కృష్ణారెడ్డి, పూజారి రత్నమ్మ, చిన్న చెరువన్న, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

# గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గోరంట్ల,మే 12,ప్రభాతవార్త:** మల్లాపల్లి పంచాయితీ కల్లగేరి గ్రామానికి చెందిన సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి పట్టణంలో మార్కెట్ యార్డు సమీపంలో నూతనంగా నిర్మించి శుక్రవారం గృహ ప్రవేశం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ,ఎమ్మెల్యే సోదరుడు మాలగుండ్ల మల్లికార్జున నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని పురోహితులు ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.అనంతరం పాటూరి శంకరరెడ్డి,శోభ దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజనాగేనాయక్, శివనంద,ఎపిఎన్జీఓ ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి, రమణారెడ్డి,సుధాకర్‌రెడ్డి,విజయ్ భాస్కర్‌రెడ్డి, నాగేంద్ర, సందీప్ కుమార్ తదితర నాయకులు,కార్యకర్తలు భారి ఎత్తున పాల్గొన్నారు.

# అసమ్మతివాదులకు బుజ్జగింపులా..?



పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో సమావేశమైన బొంబాయి రమేష్ నాయుడు తదితరులు

**మొదటిపేజి తరువాయి...** పార్టీ కేడర్‌ను సన్నద్ధం చేయాల్సిన బాధ్యతను ఇన్‌ఛార్జి మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన భుజాలపై వేసుకున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా ఉన్న నియోజకవర్గాల్లో అసమ్మతివర్గ కార్యకర్తలను ఆయన పిలిపించి మాట్లాడుతున్నట్లు సమాచారం. మూడు రోజుల పాటు నియోజకవర్గాల వారీగా అసమ్మతివర్గ నాయకులను, కార్యకర్తలను పిలిపించి ఆయన బుజ్జగించడం, మీడియాను కూడా లోనికి అనుమతించకుండా వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. శుక్రవారం తాడిపత్రి, కళ్యాణదుర్గం నియోజకవర్గాలకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమై ఆయా నియోజకవర్గాల రాజకీయ పరిస్థితులపై ఆరా తీసినట్లు సమాచారం. సామాజిక మాధ్యమాలు, కొన్ని యూట్యూబ్ ఛానళ్లలకు సంబంధించిన ఇంటర్వ్యూల్లో జగన్ ఛాన్స్ ఇస్తే తన సత్తా చూపుతానంటూ వ్యాఖ్యానించిన యాడికి వైసీపీ నాయకుడు బొంబాయి రమేష్ నాయుడు, ఆయన వర్గం కార్యకర్తలతోనూ, 2014 ఎన్నికల్లో వైసీపీ తరపున పోటీచేసి ఆ తర్వాత నిర్లిప్తంగా ఉన్న వీఆర్ రామిరెడ్డి, ఆయన కుమారుడు వీఆర్ వెంకట్రామిరెడ్డి తదితరులతో మంత్రి సమావేశవడం ప్రత్యేకతను సంతరించుకుంది. పార్టీ అధికారంలోకి వస్తే తమ వ్యక్తిగత సమస్యలతో పాటు తమ అనుచరుల సమస్యలు కూడా తీరతాయని, తద్వారా తమ హోదా కూడా పెరుగుతుందని ఆశించి భంగపడిన పలువురు గ్రామస్థాయి నాయకులు, సీనియర్ కార్యకర్తలు మంత్రిని కలిసే అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి నియోజకవర్గంలోనూ అసమ్మతి నాయకులు, కార్యకర్తలను గుర్తించి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసేందుకు ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.జిల్లాలోని ఎమ్మెల్యేలను, అసంతృప్తితో ఉన్న ద్వితీయశ్రేణి నాయకులను, సీనియర్ కార్యకర్తలను సమన్వయం చేసి ఎన్నికలకు సిద్ధం చేయడం మంత్రికి కత్తిమీద సామేనని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# పార్టీ పెట్టిన 9 నెలలకే అధికారాన్ని చేజిక్కించుకున్న వ్యక్తి ఎన్టీఆర్

**మొదటిపేజితరువాయి...** నారాయణస్వామియాదవ్, పూల బాషా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదిన అనంతపురం నగరంలో కమ్మభవన్‌లో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు సాయంకాలం నాలుగు గంటలకు ప్రారంభమవుతాయని తెలిపారు. నాలుగు గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు జరుగుతాయన్నారు. ఎన్టీఆర్ జన్మించి వంద సంవత్సరాలు కావడంతో వంద చోట్ల ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో 42 పార్లమెట్ స్థానాల్లో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు, ప్రజలు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నారా లోకేస్ 100 రోజుల యువగళం పాదయాత్రకు సంఘీభావంగా రాప్తాడు నియోజకవర్గంలో పాదయాత్రకు శ్రీకారం

**మొదటిపేజి తరువాయి...** ప్రారంభిస్తామన్నారు. దీంతో పాదయాత్రకు సంఘీభావంగా 175 నియోజకవర్గాల్లో టీడీపీ శ్రేణుల పాదయాత్రలు చేయాలని అధిష్టానం నిర్ణయించిందని వివరించారు. అనేక అడ్డంకులు అధిగమిస్తూ, విశేష ప్రజాధరణతో ముందుకు సాగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అభినందనలు తెలియజేసేందుకు నియోజకవర్గంలో సంఘీభావంగా పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో 5వేల మంది పార్టీ శ్రేణులతో 8 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించాలన్నారు. ఈ సంఘీభావ పాదయాత్ర అనంతపురం రూరల్ మండలం, కళ్యాణదుర్గం రోడ్డులో ఉన్న సజ్జల కాలువ ఆంజినేయస్వామి గుడి దగ్గర నుంచి ప్రారంభమై, కురుగుంట, అక్కంపల్లి, ఎన్ఆర్‌కాలనీ, కక్కలపల్లి కాలనీ, పాపంపేటలోని రాములవారి దేవస్థానం వరకు 8 కిలోమీటర్లు కొనసాగనుంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఈ సంఘీభావ పాదయాత్రలో పెద్ద ఎత్తున పాల్గొనేలా చొరవ తీసుకుని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. లోకేష్ పాదయాత్ర చేస్తున్న తీరు గురించి రాష్ట్రమంతా చెప్పాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయ పడ్డారు.

# డ్రై ఫ్రూట్స్ అలంకరణలో మూలవరులు శ్రీ నెట్టికంటుడు

### - శాస్త్రోక్తంగా సింధూరముతో లక్షార్చనలు, - యాగశాలలో వైదికంగా సుందరకాండ,మన్యుసూక్త హోమములు
### - సామాన్య భక్తజనుల పాలిట శాపంగాను... ధర్మకర్తల, అర్చక కుటుంబాల పాలిట వరంగాను... సామూహిక లక్షార్చనల పూజలు...?
### - దేవస్థానం అధికారులారా.. నియంత తీరులో సామాన్య భక్తుల పట్ల మీ నిర్ణయాలు ఎంత వరకు సమర్థనీయం...?



డ్రై ఫ్రూట్స్ అలంకరణలో మూలవరులు శ్రీ నెట్టికంటుడు.

**గుంతకల్లు, మే 12 ప్రభాతవార్త**

ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంలో పాంచాహ్నికదీక్షతో చేపట్టిన దక్షిణాది హనుమద్‌జయంతి మహోత్సవాలను పురస్కరించుకుని మూడవరోజున శ్రీవారి మూలవరులకు విశేష అభిషేకాల అనంతరం ప్రత్యేకంగా డ్రై ఫ్రూట్స్‌లతో విశేష అలంకరణ గావింపుతో భక్తులకు శోభాయమానం తీరుగా దర్శనం కల్పించారు. వైశాఖ బహుళ సప్తమి శుక్రవారం ప్రాతః కాలమున శ్రీవారి గర్భాలయంలో ఆలయ అధికారుల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకుడు గురుడాచార్యులు నేతృత్వంలో వేదపండితుల వేదమంత్రోత్సవ పఠనం నడుమ అర్చకబృందం విశేష అభిషేకాలతో పాటు డ్రై ఫ్రూట్స్‌లతో విశేష అలంకరణ గావింపచేసి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈక్రమంలో దేవస్థానం ఆలయ అధికారుల పర్యవేక్షణలో దక్షిణాది శ్రీ హనుమద్ జయంతి వేడుకల నిర్వహణలో భాగంగా ఆలయ యాగశాలలో రుత్వికులు (పురోహితులు)లతో పాటుఆలయవేదపండితులు,అర్చకులు పాంచాహ్నిక ధీక్షలతో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ప్రాతఃకాల అర్చన, సుందరకాండ, మన్యుసూక్త, వేదపారాయణముల పఠనం, శ్రీరామ, శ్రీఆంజనేయ మూలమంత్ర అనుష్టానముల జపములతో పాటు వైధికంగా మన్యుసూక్త, సుందరకాండ హోమము నిర్వహణతో పాటు మంగళహారతి తదితర పూజాకార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఈక్రమంలోనే ఆలయ ముఖమండపంలో శ్రీస్వామి వారి ఉత్సవమూర్తి వద్ద సాయంత్రం 5గంటల నుండి ధీక్షాపరులైన ఆలయ వేదపండితులు, అర్చకబృందం ఆధ్వర్యంలో సామాన్య భక్తుల లేమిగా సామూహికంగా కేవలం పలువురు అర్చక, ధర్మకర్తల మండలి కుటుంబాల సమేతముతో సింధూరముతో లక్షార్చనలు నిర్వహించారు. సదరు కార్యక్రమం నిర్వహణలో అధికారులు తమ విధుల నిర్వహణలో నియంత అన్న ధీమాగా తమ సొంత నిర్ణయాలతో సామాన్య భక్తజనులకు అవకాశం కల్పించక పోవడం గమనార్హం. దేవస్థానం అధికారులారా.. సామాన్య భక్తుల పట్ల మీ నిర్ణయాలు ఎంత వరకు సమర్థనీయం...? అన్న ప్రశ్నలుగా కేవలం ధనార్జనే లక్ష్యం తీరుగా సామాన్య భక్తజనుల పాలిట శాపంగా మా పట్ల మీ అధికారాల తీరుండటం గర్హనీయమంటూ స్థానికంగా భక్తుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తీరుండటం బాధాకరం. కేవలం ధర్మకర్తల, అర్చక కుటుంబ సభ్యులతో మాత్రమే సామూహిక శ్రీవారి లక్షార్చన పూజలకు అనుమతులుతో ప్రాధాన్యత ఇవ్వడంపై స్థానిక ఆలయ ప్రాంగణంలో పలువురు భక్తులు బాహటంగా అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న తీరు లేకపోలేదు. ఈ కార్యక్రమంలో ప్రస్తుతం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో విధులను నిర్వహిస్తున్న పలువురు (గతంలో కసాపురం దేవస్థానంలో విధులను నిర్వహించిన) అధికారుల బృందంతో పాటు స్థానిక దేవాలయ అధికారుల బృందం, ధర్మకర్తల మండలి ఛైర్మెన్, పలువురు సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆలయంలో శ్రీస్వామి ఉత్సవవిగ్రహానికి సింధూరముతో లక్షార్చన నిర్వహిస్తున్న దృశ్యం